

# చూడు చూడు నీడలు

వాసిరెడ్డి నవీన్

అప్పులిచ్చి వడ్డీలమీద వడ్డీలు గుంజుతున్నావ్. వాళ్ళు కష్టపడి సంపాయించిన, కొండచీపుళ్లు, చింతపండు, కుంకుళ్ళు వగయిరా ఆటవీ సంపదను చాలాతక్కువధరకి కొంటూ వాళ్ల ననేక విధాలదోచుకుంటున్నావ్ ! కాబట్టి ఈ ఉత్తరం అందేళ రాత్రి పన్నెండు గంటలకు ఊరుశివార్లలో ఉన్న మర్రి చెట్టు దగ్గర, ఓ లక్షరూపాయలు సంచిలోఉంచి పడెయ్యి. అలాకాకపోయినా, నీ వెనుక పోలీసులెవర్నయినా తీసుకొచ్చినా నీప్రాణాలు మాత్రం నీవికావు జాగ్రత్త !!

—నక్సలయిట్స్''

చదవడం ముగించగానే చిన్నయ్యగారు ఆ ఉత్తరం పట్టుకుని తిన్నగా బంగ్లాలో ఉన్న దొరగారి దగ్గరకి, పబ్లిక్ ప్రాసిక్యూటర్, జడ్జిగారిదగ్గిర కెళ్ళినట్టుగా, కన్సల్టేషనుకి వెళ్ళేరు. మరో పదినిముషాల్లో తిరిగొచ్చి ధైర్యంతో '' నువ్వేంభయపడకయ్యా శెట్టీ ! నీ వెనకనే మేంవచ్చి ముళ్ళజెవ్వుడు దొంకల్చాటున దాక్కుంటాం.

నువ్వుడబ్బు సంచి అక్కడొదిలేసి గబగబా మేంవున్న దొంకల మాటు కొచ్చి. నీ డబ్బు సంచి తీసుకుందికి వాడు రాగానే వెంటనే మేంగుళ్ళ వర్షంకురిపించేస్తాం. అక్కడి కక్కడే వాడు చస్తాడు నీ డబ్బు నీకు దక్కుతుంది. మాకూ ప్రమోషన్లొస్తాయి''. అన్చెప్పేని చిద్విలాసంగా చుట్టుముట్టించేరు చిన్నయ్యగారు.

పదవిపోవడం ఖాయం అని తెల్సిన మంత్రిగారు జంకుతూనే తన పదవికే ఢోకా లేదని చెప్పినంత, ధైర్యంగా వెళ్ళిపోయారు శెట్టిగారు; చిన్నయ్యగారి భరోసామీద.

రాత్రిజరుగ బోయేపోరాటానికి ఎవరెవ రుండాలో లిస్టు తయార్చేశారు చిన్నయ్య గారు. అందులో పెంటయ్య పేరు కూడాఉంది.

''పెంటయ్యా రాత్రి పోరాటన్కి రెడీగా ఉండు'' అంటూ హెచ్చరించేడు హేడ్డు.

దాన్తో పెంటయ్య గుండెల్లదడదడలాడేయి. అప్పుడు తెలిసొచ్చింది పెంటయ్యకి పోలీసు డిపార్టుమెంటంటే ఏంవిటో! ఇంటిదగ్గర అంట్లుతోంవడం, పూలమొక్కలు పెంచడం కాదు పోలీసు ఉద్యోగం అంటె, అప్పుడ ప్పుడూ ఇలా ప్రజాసేవకోసం కూడా పోరాడాల్సొంటుందని తెల్సిందగ్గర్నుండి, ఈ డిపార్టుమెంటులో ఎందుకు దూరేన్రాభగ వంతుడా! అని మధనపడసాగాడు.

'' నే న్రావడం తప్పదా గురూగారూ'' అన్నాడు దిగాలుగా ''నన్నొదిలేసి మరెవర్న యినా తీసికెల్ల కూడ్దా'' అన్న అర్థంలో ...

''నువ్వేంబయపడకయ్యా ఎర్రిబాగులోడా, మీంవింతమంది వుండగా నీకేటయ్యా బియ్యం? ఇయేల మనం అల్ల పొగరన గ్గొడతాం, మన్రోజులు బావుంటే ప్రమోషన్లు కూడా కొట్టేయొచ్చు. నీకేటీ అవదు. నాను న్నా!'' అంటూ ధైర్యం చెప్పేడు హేడ్డు. లాయరు ప్రతిక్లయింట్కి చెప్పినట్టుగానే.

రాత్రి తొమ్మిది గంటలకల్లా పోలీసుదళం లక్షింపురం చేరి అనుకున్న స్తలంలో దాక్కున్నారు.

పన్నెండ య్యేసరికి శెట్టిగారు లక్ష రూపా యల సంచిని ఉత్తరంలో చెప్పించోట పడేసి పోలీసు ల్దాక్కున్న ముళ్ళపొంవుదు దొంకల్లో కెళ్ళి పొయ్యాడు.

కాసేపయ్యాక సంచిని తీసుకునేందుకో వ్యక్తి రావడం, ఫైరింగార్డరివ్వడం, ఒక్క నింవుషంలో జరిగిపోయ్యాయి. ఆ తర్వాత మరో పావుగంటగ్గాని ఫైరింగాగలేదు.

* * * *

''ఇందవోయ్ ఫోర్ఫార్టీ ఫోర్సీ వాటా ఐదొందలూను'' అంటూ పెంటయ్య చేతిలో పెట్టాడు హేడ్డు.

పెంటయ్య ఆశ్చర్యపోయేడు ''ఇదేటి? ఏ బాపతు గురుగారుఇది?'' తనకిళ్ళెందుకు పడిందో తెలియని ముద్దాయిలా మొహం పెట్టి అడిగేడు.

''ష్! అలాటిసయాలు అడక్కుమరి! అయ్యన్నీ పెద్దోల్లుసూసుకుంటారు! నీసేతిలో డబ్బు పడ్డావా? లేదా? అంతే, అదెట్టా వచ్చిందో నువ్వడక్కూడదు, నే సెప్పా కూడదు... ఆ సావుకారుకి అల్ల పేరుమీద మనంవే రాసుండొచ్చు! లేదా ఉత్తరం రాసినా అడబ్బు మనంకొట్టేసుండొచ్చు. మరేదయినా కావచ్చు! నీ బుర్రకే రకంగా అనిపిస్తే ఆయిదంగా నువ్వాలో సించుకో!

అరదం‌వయిందా?" అన్నాడు అర్థంకాకుండా చెప్పి, హేడ్డు.

బుర్రడ్డంగా ఊపి "అయితే గురూగారూ మనం తుపాకులు కాల్చేం కదా. అయ్యోవరి మీద?" అడిగేడు పెంటయ్య.

అయ్యోవరి మీద కాందేస్ ఆకసంలోకి! మరి ఆల్లకి మనకి పోట్లాట జరిగి నట్టుగా అటు శెట్టిగారికి, ఇటూ పెబుత్వానికి, పెజలకి తెలీడం ఎలాగ?"

"మరి ఆల్లు ఒకడూ సవ్వనేదు కదా! దానికేటి సెబ్తాం? లిటిగేషన్ తెలియని కుర్రలాయర్లా అడిగేడు పెంటయ్య."

"ఆఁ. ఆఁ! అందుకే ఆల్లు అడవిలోకి పారిపోయినా రోన్" అన్నాడు హేడ్డు" కేసుగెల్చిన ముద్దాయిలా చిద్విలాసంగా నవ్వుతూ.

* * * *

మర్నాడు ఎస్టాబ్లిష్ మెంటు గుమాస్తా పెంటయ్యని పిల్చి 'ఏం వోయ్ మీవూరు ట్రాన్స్ఫరు కావాల్నా? దొరగారొప్పుకున్నారు. చెప్పుమరి కావాలంటే అయిదునిముషాలపని" అన్నాడు

బాబ్బాబు నాకు మావూరు వద్దూ, మరే వూరూ వద్దూ నేనిక్కడే ఉంటాను అంటూ గుమస్తా చేతిలో అయిదుపదులుంచేడు పెంటయ్య. •


## రూ 7,000 ల బహుమతులు గెలవండి

(ఎంట్రీ ఫీజు లేదు)

మొదటి బహుమతి : టెలివిజన్, రాజదూత్ మోటార్ సైకిల్ లేదా రూ 3000 లు నగదు. కన్సొలేషన్ బహుమతి: అమెరికన్ డిజైన్ గల చీరలు లేదా జపాన్ మోడల్ ట్రాన్సిస్టర్లు సగం ధరకు ఇవ్వబడతాయి.
మాకు చేరిన సమాధానాలన్నిటికన్న భిన్నంగా వున్న దానికి మొదటి బహుమతిని, మిగతా వాటికి కన్సొలేషన్ బహుమతిని ఇవ్వడం జరుగుతుంది.

మొత్తం 58 గల నమూనా

| | | | |
|---|---|---|---|
| 7 | 22 | 19 | 10 |
| 17 | 12 | 13 | 16 |
| 14 | 15 | 18 | 11 |
| 20 | 9 | 8 | 21 |

పక్క గీయబడిన నమూనాలో చూపిన విధంగా తెల్లకాగితంపై 16 ఖాళీ గళ్లను గీసి వాటిని 5 నుండి 20 వరకూ అంకెల నుపయోగిస్తూ ఎటు నుంచి కూడినా మొత్తం 50 వచ్చేలా నింపండి. పోస్టేజీ, ప్యాకింగ్ ఫీజు పంపడానికి వీలుగా ఫలితాలను విజేతలకు ముందుగా తెలియ చేస్తాము. ఫలితాలను తెలియ చేసే లేఖలో పేర్కొన్న విధంగానే బహుమతులు పంచడం జరుగుతుంది. ఒక కుటుంబం నుండి ఒక ఎంట్రీ మాత్రమే స్వీకరించబడుతుంది.
మొదట అందిన ఎంట్రీకి రూ 101 లు నగదు ఇస్తాము.
అన్ని విషయాలలోను ప్రమోటర్లదే తుది నిర్ణయం.
ముగింపు తేదీ 22-11-77

**IMPEX INDIA (WPM)**
Basti Chinotian, Paharganj, NEW DELHI-55.